ప్రయాణంలో...

# పసందైన కథలు

## బాలల నీతి కథలు



కె.వి. లక్ష్మణరావు B.Sc., B.Ed.

'శైలి ప్రచురణలు' మీ ప్రగతికి సోపానాలు

కె.వి. లక్ష్మణరావు

# సమయస్ఫూర్తి

**అ**దొక పెద్ద చెరువు. ఆ చెరువులో అనేక చేపలు నివశిస్తున్నాయి. వాటిలో సుబుద్ధి ఒకటి. తెలివితేటలు, చురుకుదనం కలది. సమయస్ఫూర్తిని ప్రదర్శించగల తెలివి ఉంది. ఒడ్డుకు దగ్గరగా వెళ్ళొద్దు, మనల్ని పట్టి తినే పక్షులుంటాయని అమ్మ ఎన్నిసార్లు హెచ్చరించినా సుబుద్ధి వినిపించుకునేది కాదు. ఆ చెరువు గట్టుపై గల చెట్టు మీద చేపలను తింటూ కర్ణిక అనే పక్షి జీవించేది. ఒకరోజు సుబుద్ధి కర్ణిక నోటికి చిక్కింది. ఈ చేపను తిని తన కడుపు నింపుకోవచ్చునన్న ఆనందంతో కర్ణిక చెట్టు కొమ్మపై వాలింది. తనను తినుస్తుందని భయపడింది సుబుద్ధి. కానీ వెంటనే ధైర్యం తెచ్చుకుని తన తెలివితేటలను, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రాణాలతో బయటపడటానికి నిర్ణయించుకుంది.

ఓ పక్షీ! నీవు పాటలు బాగా పాడతావని అందరూ అంటూంటారు. నీ మధురమైన గొంతు వినాలని ఉంది. పాడవూ! అంది సుబుద్ధి. ఆ మాటలకు కర్ణిక నేను పాడితే నా నోటి నుండి నీవు జారిపోతావు కదా! అని తన మనసులో అనుకుంటూ, ఊహూ! పాడనంటూ తల అడ్డంగా ఊపింది. నా ఆలోచన ఈ పక్షి పసిగట్టేసింది. మరెలా బైట పడాలి? సుబుద్ధి ఆలోచించసాగింది.

'ఓ పక్షీ! నీవు మంచిదానవా? చెడ్డదానవా? మంచిదానవైతే నన్నొదిలేస్తావు. చెడ్డదానివైతే నన్ను తినేస్తావ్! అడిగింది సుబుద్ధి. అయినా కర్ణిక సుబుద్ధి మాటలను వినిపించుకోలేదు. నీ మాటల గారడిలో పడనులే! నన్ను నీవెలా అనుకున్నా పరవాలేదంటూ కళ్ళతోనే సైగ చేస్తూ చెప్పింది కర్ణిక. సుబుద్ధిని తినబోతుండగా, ఓ పక్షీ! ఆగు. చివరిగా నేనొక చిన్న ప్రశ్న అడుగుతాను. నువ్వు సరైన జవాబు చెబితే తెలివైనదానివని ఒప్పుకుంటాను. అప్పుడు నిరభ్యంతరంగా నన్ను తినవచ్చు. కానీ జవాబు తప్పు చెబితే నన్ను వదిలిపెట్టాలి. సరేనా!' అంది సుబుద్ధి.

కానీ కర్ణిక నేను నీ ప్రశ్నకు సమాధానం చెప్పను. తినేస్తా అని సైగ చేసింది.

'అయితే నీకు తెలివి లేదని అంగీకరించి, అప్పుడు తినేయ్' అంది సుబుద్ధి.

కె.వి. లక్ష్మణరావు

# సుబుద్ధి సమయస్ఫూర్తి

**ఓ** సరస్సు ప్రక్కనే ఒక పెద్ద చెట్టు ఉంది. దానిమీద కర్ణిక అనే పక్షి గూడుకట్టుకుంది. కర్ణిక కూతురు పేరు సుబుద్ధి. అది తెలివైంది. చురుకైంది. ఒకరోజు కర్ణిక ఆహారం కోసం బయటకు వెళుతూ 'నువ్వీ గూడు విడిచి బైటకు రాకు. ఎగరటానికి ప్రయత్నిస్తే పడిపోతావ్! నిన్ను తినాలని పెద్ద పాము ప్రయత్నిస్తోంది. నేను లేని సమయం కోసం ఎదురు చూస్తోందట. ఆ కోతిబావ చెప్పినప్పటినుంచి నిన్ను వదిలి వెళ్ళాలంటే భయమేస్తోంది. తిండి కోసం వెళ్లక తప్పడం లేదు. పాము పైకి వస్తుంటే బుస్... బుస్... అంటూ శబ్దం వస్తుంది. అది వినగానే దాని కంటబడకుండా జాగ్రత్తపడు' అంటూ జాగ్రత్తలు చెప్పసాగింది కర్ణిక.

'అమ్మా! నేను జాగ్రత్తగా ఉంటాలే. ఆకలిగా ఉంది. త్వరగా తినేందుకు ఏదైనా తేమ్మా' అంది సుబుద్ధి. పిల్ల ఆకలనగానే... 'అయ్యో! ఆకలిగా ఉందా తల్లీ! ఇదిగో ఇప్పుడే వెళ్తాను. నువ్వు జాగ్రత్త' అంటూ కర్ణిక ఎగిరిపోయింది.

అప్పుడే ఆ చెట్టు క్రిందకి ఓ రైతు వచ్చాడు. చెట్టు చుట్టూరా ఓ గుంత తవ్వాడు. అందులో ఏవో తెల్లని గుళికల్లాంటివి వేసి వెళ్ళిపోయాడు. రైతు అలా వెళ్ళాడో లేదో ఓ పెద్ద పాము బుస్ బుస్ మంటూ జరాజరా పాకుతూ సుబుద్ధి ఉన్న చెట్టు దగ్గరకు వచ్చింది. సుబుద్ధి పాము రాకను పసిగట్టింది. అమ్మ చెప్పిన మాటలు గుర్తొచ్చి భయమేసింది. రైతు ఇంకాసేపు ఉంటే బావుణ్ణు అనుకుంది. చుట్టూ చూస్తే ఎవరూ కనిపించలేదు. భయపడి ప్రయోజనం లేదనకుంది. తప్పించుకునే మార్గం ఆలోచించసాగింది.

ఆలోచనలో ఉండగానే... పాము పడగ విప్పుతూ సుబుద్ధికి ఎదురుగా వచ్చింది. భయంతో వణుకు పుట్టింది సుబుద్ధికి. వెంటనే ధైర్యం తెచ్చుకుని 'నాగరాజా! ఆగు' అంది. కానీ పాము ఊరుకుంటుందా! 'నాకు బాగా ఆకలిగా ఉంది. దొరక్కదొరక్క దొరికావు. నిన్నొదిలిపెడతానా! అమాంతం తినేసి నా ఆకలి తీర్చుకుంటా' అంటూ బుసలు కొట్టింది.

'చూశావా నాగరాజా! ఆకలిని అణిచిపెట్టే శక్తి ఎవరికీ లేదు కదా! నాక్కూడా ఆకలిగా ఉంది. అమ్మ బైటికెళ్తూ... చెట్టుక్రింద ఆహారం పెట్టానంది. ఆకలేస్తే తినిమని చెప్పింది. నాకు చెట్టు దిగి వెళ్ళే ఓపిక లేదు. నేనెలాగూ నీ

కె.వి. లక్ష్మణరావు

# తెలిసొచ్చిన బాధ



**"అజయ్!** తెల్లారిపోయింది. లేచి నీకోసం ఏం తీసుకొచ్చానో చూడు" నాన్న మాటలు వినబడి కళ్లు నులుముకుంటూ చూశాడు అజయ్. ఎదురుగా నాన్న. పక్కనే ఒక బకెట్ నిండా నీళ్లలో ఉన్న చిన్న తాబేలు పిల్ల. అది చూసిన అజయ్‌కి చాలా ఆనందం కలిగింది. అజయ్ అంటే అమ్మా, నాన్నలకు పంచప్రాణాలు. రెండు రోజుల క్రితం టి.వి.లో కార్టూన్ నెట్‌వర్క్‌లో ఓ కార్యక్రమంలో అజయ్‌లాగే నాలుగో తరగతి చదువుతున్న ఓ బాబు తాబేలుతో స్నేహం చేయడం చూశాడు. అది చూసి డాడీని, తాబేలు కావాలని కోరడంతో ఆయన తెచ్చిచ్చారు.

ఆరోజు అజయ్‌కి చాలా సంతోషంగా అనిపించింది. నాన్న తాబేలు తెచ్చివ్వడం ఒక కారణమయితే, ఆరోజు అమ్మ, నాన్నలతో కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ళకు వెళ్ళటం మరొక కారణం.

ఆ బుల్లి తాబేలును డాడీతో పెరట్లోని బావిలో వేయించి, తాబేలుతో మళ్లీ వస్తానని చెప్పి, అమ్మ, నాన్నలతో తిరునాళ్ళకు బయలుదేరాడు. ఆ తిరునాళ్ళలో ఇసుకవేస్తే రాలనంత జనం ఉన్నారు. క్యూలో వెళ్లి దర్శనం చేసుకున్నారు. తిరిగి వస్తుంటే షాపులో ఉన్న పెద్ద విమానం బొమ్మపై అజయ్ దృష్టి పడింది. వెంటనే డాడీతో ఆ బొమ్మ కావాలన్నాడు.

అమ్మ చేయి పట్టుకుని ఉండమని చెప్పి, డాడీ షాపువద్దకు వెళ్లాడు. అంతలో అమ్మ స్నేహితురాలొకరు కనిపించి, పలకరించింది. బొమ్మమీది మనసుతో డాడీ దగ్గరకు వెళతానంటూ, చేయి విడిపించుకొని పరుగెత్తాడు. "అజయ్! జాగ్రత్త" అంటూ అమ్మ అరిచింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Prayanamlo+Pasandaina+Kathalu](http://kinige.com/book/Prayanamlo+Pasandaina+Kathalu)**

* * *